ఈవారం గ్రహబలం

12-11-1961 మొదలు 18-11-1961వరకు

గ్రహస్థితి

కర్కాటకంలోరాహువు. తులలో శుక్రుడు, తుల, వృశ్చికాలలో రవి, వృశ్చికంలో కేతువు. మకరంలో గురు, శని, శేషువులు. ధనుస్సుకర, కుంభ మీనాలలో నంద్రుడు.

మేషం

(అశ్వని, భరణి కృత్తిక 1)

ఈ వారంలో మీకు అనుకోని మార్పులు వచ్చును. ఆ మార్పులు దైవికంగా మీకు అనుకూలిస్తాయి. భాగస్థులతో స్వల్ప అభిప్రాయ భేదాలు వచ్చును. మీరు వారితో ఓర్పుతో వ్యవహరించి పురోభివృద్ధికి వలహాలు ఇస్తారు. నౌకరితోను, అధికులతోను జాగ్రత్తగా వ్యవహరించాలి. వారు ఎడురు తిరిగే అవకాశాలు లివ్వకండు. వారమధ్యలో కొన్ని అనుకూలములుకలవు. కుటుంబ విషయాలలో ఇతరులను నొప్పించేలా మాట్లాడవద్దు. పిల్లలవల్ల కొంత ఆందోళన కల్గుతుంది. వివాదాలలో జయము కలుగుతుంది. డబ్బు ఇబ్బందులుండవు మీకు రావలసిన బాకీలమీద గురించి విచారంగా మాట్లాడవలసి వస్తుంది. గురువులాంటి పెద్దలదర్శనం చేస్తారు. పాడిపంటలతృప్తిగా ఉండును. యంత్రములు వాహనములవల్ల చికాకు కల్గును. సాంఘిక కార్యాలలో తోటివారు సహకరిస్తారు. గవర్నమెంటుకు సంబంధించిన పనులు వసూలు చేసుకుంటారు. కాంట్రాక్టు పనులు మామూలుగా సాగిపోతాయి. వృత్తి వ్యాపారాలు క్రమక్రమంగా పురోగిస్తాయి. ఉద్యోగంలో అనుమానాలు వచ్చాయి. ప్రయాణాలు విరమించుకోవడం మంచిది.

వృషభం

(కృత్తిక 2, 3, 4, రోహిణి, మృగశిర 1, 2)

మీరు ఏ విషయంలోను ఒకరుడుకుగా తప్పకపోవడం మంచిదికాదు. వారివారిని లాలించి లోపం కొందరమిమ్మల్ని ప్రోత్సహించి కార్యక్రమంగా పోదిందిపి తరువాత కనవడక అనవసరంగా మనస్యలను మొందుగా నే గ్రహించి జాగ్రత్తపడడం అవసరం. భార్యాభర్తలు ఆరోగ్యంతృప్తిగా ఉండడంవలన కొంత రావలసిన డబ్బు అందుతుంది. పెద్ద కుటుంబానికి పెద్ద మొత్తాలు అవసరమవుతుంది. యంత్రములు, వాహనములు లాంటివి అనుకూలించును. ప్రతికూలతలు నష్టాలు రేపుకుంటూ మాంద్యపోతుంది. వారు ప్రోత్సాహంతో కొన్ని ఒడుదుడుకులు వచ్చి చికాకు నష్టకుడాలు అయినా చివరకు సర్దుకుంటాయి. అధికారులు మీ పనులు పూర్తిచేయడానికి రహస్యపు ఖర్చులు అడుగుతారు. వినోదాలు లలితకళలలో అవకాశాలున్నాయి. విద్య ఉత్సాహంగా సాగిపోతుంది. అగ్రిమెంట్లకు కాలం అనుకూలంగా కనుపించి వ్యవహారాలు వాయిదా వేయడం మంచిది. ఇందువలన జాగ్రత్తగా ఉండండి. మీ వల్ల ఉపకారాలు పొందినవారే మీ పెమ్మ పోకడలు చేస్తారు. పొరుగువారితో కాలం కుతర్కతేగా ఉంటుంది. వృత్తివ్యాపారాలు ప్రోత్సాహకరంగా ఉండును. ఉద్యోగం మామూలుగా సాగిపోతుంది.

మిథునం

(మృగశిర 3, 4, ఆరుద్ర, పునర్వసు, 1, 2, 3)

మీ కుటుంబ సందర్శనాలవల్ల మనశ్శాంతి ఉండదు. త్రిప్పుడు ఎక్కువగా ఉంటుంది. ఎవరితో మాట్లాడినా అనుమానంగా ఉంటుంది. ఇతరులకు ఇవ్వవలసినదబ్బును గురించి మీకు రావలసిన దానివిగురించి ఘర్షణలు కలుగు అవకాశాలున్నవి. స్నేహితులతో విరోధాలువచ్చును. మిమ్మల్నిగురించి ఇతరులకునే మాటలకు విలువ నివ్వకండు. దైవానుగ్రహం ఉంది. ఆందువల్ల ఎటువంటి చికాకులువచ్చినా తప్పించుకుంటారు చిన్న విషయాలకు పట్టుదలగా పనిచేయకుండా లగునువిగుపుగా ఉండాలి కోర్టు కచ్చేరీపనులలో అనుకూలతలుంటాయి, ఉపకారాలకు పోవడం మంచిదికాదు మీచేత పనులు చేయించు కునేవారేకాని మీ అవసరాలకు ఎవరు ఆసరాగా ఉండరు. భాగస్థులతో చర్చలు జరుపుతారు. ఆరోగ్యాలు బాగుండవు. వారాంతమందు ఉత్సాహం కల్గించే వార్తలు వింటారు వైరాగ్యం, దైవచింతన పెరుగుతుంది. వ్యవసాయపుపనులు. పాడిపంటలు తృప్తిగా ఉండును. కాంట్రాక్టుపనులు ఉత్సాహంగా చేస్తారు వృత్తివ్యాపారాలలో చెప్పుకోదగిన మార్పులుండవు. ఉద్యోగంలో మీ బాధ్యతలు ఇతర అటంకాలవల్ల చక్కగా నిర్వహించలేరు.

కర్కాటకం

(పునర్వసు 4, పుష్యమి, ఆశ్లేష)

మీ గౌరవ మర్యాదలు పెరుగుతాయి. మీమంచితనం మీకు సహాయపడుతుంది. మీరు కోరకుండానే మిత్రులుసహకరిస్తారు. కుటుంబవిషయాలలో లోగడఉన్న చిక్కులు పోయి ప్రశాంత వాతావరణం కల్గుతుంది. నిరాసక్తికి సంబంధించిన అభివృద్ధికి పెట్టుబడులు పెంచుతారు. పుణ్యక్షేత్ర కార్యాలలో పాల్గొంటారు. విద్య వ్యాసంగాల అభివృద్ధికి కృషి చేస్తారు. బంధువృద్ధి కలుగుతుంది బంధుమిత్రుల చిక్కుసమస్యలు మీ సలహాలతో పరిష్కారమౌతాయి. కాంట్రాక్టు పనులు తృప్తిగా సాగుతాయి. అగ్రిమెంట్లు పూర్తి అవుతాయి. డబ్బు ఇబ్బందులుండవు. లావాదేవీలు రాబడి పరిష్కరించుకుంటారు. అపాదపుడు దేవతా సంబంధమైన కలలు వస్తూ ఉంటాయి ప్రయాణాలు చేస్తారు కొద్దిగా గర్భ సంబంధమైన అనారోగ్యం చేయగల సూచనలున్నవి. పశువృద్ధి కల్గుతుంది ముందుముందు లాభించబోయే పనులు ప్రారంభిస్తారు. ఇంజనీరింగు శాఖ వారికి అభివృద్ధి కల్గుతుంది. అగ్రత్తల్ల వస్తు ధనసంపదలు కల్గుతుంది వృత్తి వ్యాపారాలు అభివృద్ధి చెందుతాయి ఉద్యోగం చూచుకుంటూ జరిగిపోతుంది.

సింహం

(మఘ పుబ్బ ఉత్తర 1)

మీ ప్రయత్నాలకు సహాయంపడే మనుష్యులుంటారు. వారాంతమందు చిన్న విషయాలలో సందేహాలు కల్గుతాయి. ఒక పెద్ద వ్యవహారంలో మీ ప్రయత్నాలకు ప్రారంభంలో ఉన్న ఉత్సాహం చివరికి ఉండదు. మధ్యలో విడ్డివిపెడతారు, ఆరోగ్యాలు బాగుంటాయి. కుటుంబంలో కొన్ని మార్పులు వచ్చును. స్థిరాస్తికి సంబంధించిన పనులకు కొద్దిగా ఆటంకాలు వచ్చును. అగ్రిమెంట్లు పూర్తిచేస్తారు. పుణ్యకార్యాలకు, శుభకార్యాల నిర్వహణలకు డబ్బు ఖర్చు చేస్తారు ఆదాయం బాగుంటుంది. కాంట్రాక్టు పనులయందు శ్రద్ధవహిస్తారు. బంధు మిత్ర వృద్ధి కల్గుతుంది. మీరు ఇతరులకిచ్చే సలహాలు ఆదర్శప్రాయంగా ఉంటాయి. రాజకీయ రంగంలో కృషి ఎక్కువగా కావలసి ఉంటుంది. అనుకోకుండా ప్రయాణాలు చేస్తారు. స్పెక్యులేషన్‌వంటి లొంపరపనులలో దిగవద్దు. ఇన్‌స్యూరెన్సుకు సంబంధించిన పనులు వృద్ధిగా సాగుతాయి. వృత్తి వ్యాపారాలు పెట్టుబడులు పెంచి లాభాలు సంపాదిస్తారు. ఉద్యోగం అనందంగా జరిగిపోతుంది.

కన్య

(ఉత్తర 2, 3, 4, హస్త, చిత్త 1, 2)

మీకు ఆదాయం పెరుగుతుంది. రెండు మూడు విధాలుగా డబ్బు అర్జన ప్రయత్నాలు లాభించును. కుటుంబ ఖర్చులకు, వస్తు వాహనాలకు డబ్బు ఖర్చు చేస్తా కుటుంబంలో ఆనందంగా జరిగిపోతుంది. భాత్రృవర్గ బంధువులకు ఉపకారాలు చేస్తారు. ఇతరుల పనులంటే ఎక్కువ శ్రద్ధవహిస్తారు మీ వాక్చాతుర్యంతో రాజకీయ వ్యక్తి కతలను లొంగగొట్టుకుంటారు. అధికారుల మైత్రి లభిస్తుంది. శుభవార్తలందుతాయి. వినోద కార్యాలకు కొంతకాలం వినియోగిస్తారు. మీ మంచితనాన్ని కొందరు బలహీనతగా భావించి మీవద్ద డబ్బు లాగడానికి చూస్తారు. కోర్టు కచ్చేరీ పనులలో అనుకూలతలుంటాయి. కాంట్రాక్టు పనులు మామూలుగా సాగును వ్యవసాయ పనులకు డబ్బు పెట్టుబడులు పెంచుతారు ప్రయాణాలు చేయవలసి ఉంటుంది. పిల్లలవల్ల కొంత ఆందోళన కల్గును, విద్యాభ్యాసికి ఆటంకాలు వచ్చును. వారప్రారంభంలో కొన్ని చికాకులు వచ్చి చివరకు సర్దుకుంటాయి. వృత్తి వ్యాపారాలు మామూలుగా సాగిపోతాయి. ఉద్యోగంలో మీ ప్రయత్నాలు కలిసివస్తాయి.

తుల

(చిత్త 3, 4, స్వాతి, విశాఖ 1, 2, 3)

మీయ వ్యవహారాలలో నిష్కర్షగా మాట్లాడడంవల్ల కొందరు మిమ్మల్ని అపార్థం చేసుకుంటారు. మీ హృదయంలో ఉన్న మంచితనాన్ని ఇతరులు అపార్థం చేసుకోలేరు. మీహితోధావల్లమిమ్మల్నిఅనుగౌరవించినట్లు కనవడినా నిజమైన ప్రేమ మీయ దుందడు. పిలుంటే మీ చెడుపు కోరతారు. అందువల్ల కాలాన్నుసరించికొని మీ పద్ధతి మార్చుకోడం మంచిది. మీవల్ల ఉపకారాలు పొందడానికి బంధువులు మీదగ్గిరకు చేరి పొగడుతారు. ఆదాయం పెరిగే అవకాశాలు కనవడవు. ఖర్చులు మాత్రం పెరుగుతాయి. వినోద విలాసాలలో పాల్గొంటారు. ఆరోగ్యం బాగుంటుంది. ప్రయాణావసరాలు కలుగు. తూర్పుదిక్కునుంచి శుభవార్తలు వచ్చును. పాడిపంటలుఅభివృద్ధిగాఉండును. అధికారంలో ఉన్న వ్యక్తులను కలుసుకుంటారు. చందాలువంటి పనులకు సహాయపడతారు. శుభకార్య సంబంధమైన ప్రయత్నాలు చేస్తారు. పంపులో గౌరవం పెరుగుతుంది. స్పెక్యులేషన్ లాభించదు. వృత్తి వ్యాపారాల అభివృద్ధికి కృషిచేస్తారు ఉద్యోగంలో లోగడకంటె శ్రద్ధ ఉత్సాహం పెరుగుతుంది.

వృశ్చికం

(విశాఖ 4, అనూరాధ, జ్యేష్ఠ)

మీకు ఆడంబరం పెరుగుతుంది. ప్రయత్నలోపం ఉండదు. పరిణామానికి వచ్చే తప్పటికి సంతోషముండదు. మిమ్మల్ని ఆందోళన పొగుడుతూ ఉంటే చాలు. వారు నష్టపుదయంతో మీలో ప్రవర్తిస్తున్నారా అనే ప్రసక్తి అలోచించకండు మీ స్వంత పనులకంటె బయటవారి పనులంటే ఉత్సాహంగా ఉంటారు. గౌరవానికి లోటుండదు వడుదుడుకు వ్యవహారాలలో తలదూర్చడం మంచిదికాదు. నౌకర్లలో ఎగాయివాలు రాగల సూచనలున్నవి. ప్రయాణాలు చేయవద్దు. బంధువులవల్ల దగుగలు వదతారు. ఆకాదుం మామూలుగా ఉంటుంది. కుటుంబ ఖర్చులు పెరుగుతాయి. స్థిరాస్తిమీద డబ్బు పెట్టుబడులు పెంచుతారు. వాహనాలు యంత్రాలు చికాకు కల్గించును. కాంట్రాక్టుపనులు పట్టుదలతో నిర్వహించి లాభాలు తెచ్చుకుంటారు. రాజకీయపోటీలు, కక్షలు పెరుగురాయి. వృత్తి వ్యాపారాలలో చెప్పుకోతగిన మార్పులుండవు. ఉద్యోగంలో మీదుచేసిన కృషికి మెప్పు ఉండదు.

ధనుస్సు

(మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1)

మీమంచితనం మీకుడిహించినట్లుఅందరి దగ్గిర పనిచేయిస్తుంది. ఎడుటివారి పనినను బట్టి తదనుగుణంగా మీరు మనను మార్చుకోవాలి. మీ నొక్కు మీకు అనుకూలంగా ఉంటారు. మీ కోరికలు ఫలిస్తాయి. డబ్బు ఇబ్బందికొంతవరకు తగ్గుతుంది ఇతరుల ధనమైన ఖర్చులు పెరుగుతాయి ఒక చికాకు వ్యవహారంలో మధ్యవర్తులసహాయ ముంటుంది కుటుంబవాతావరణప్రశాంతంగా ఉంటుంది. భూములు, గృహాలు రిజిస్ట్రేషన్ అవుతాయి. ఇన్‌స్యూరెన్సులకు సంబంధించిన వారికి పనులు అనుకూలించును. గురువులవంటి పెద్దలను దర్శిస్తారు. రాజకీయాలు ఒడుదుడుకుగా ఉంటాయి. మామూలు నిత్యకృత్య వ్యవహారాలు తప్ప పెద్ద బాధ్యతలు పైన పెట్టుకొని శ్రమపడవద్దు ఆరోగ్యం దెబ్బతినవచ్చు పిలలపర్యలు మనసుకు ఆశాంతి కల్గించును ప్రయాణాలు చేస్తారు. పాడిపంటలు మామూలుగా ఉండును. కాంట్రాక్టు పనులయందు ఉత్సాహం చూపుతారు. వృత్తి వ్యాపారాలలో చెప్పుకోతగిన మార్పులుండవు ఉద్యోగంలో అధికారుల సంతోషిస్తారు.

మకరం

(ఉత్తరాషాఢ 2, 3, 4 శ్రవణ, ధనిష్ఠ 1, 2)

మీకు ఒక వైపు ఉత్సాహంతో పనులు జరుగుతున్నా మరో వైపు అనుమానాలు బాధిమా ఉంటాయి. దాని ఏనుల మందు మాదిమ్యం బద్ధకం ఏర్పడు తుంది. మీకు తెలియకుండా కోపం పెరుగుదల పెరుగుతుంది. బంధు మిత్రుల పనులలో చురుకుదనం చూపుతారు. భాత్రృవర్గం వల్ల డబ్బు ఖర్చు అవుతుంది. పేరు ప్రతిష్ఠలు కాపాడుకుంటారు స్థిరాస్తికి సంబంధించిన లావాదేవీలు లాభించును. రాజకీయాల పంచ్రదింపులకు కొత్త వ్యక్తులు వస్తారు శుభకార్యాలు నిర్వయాలు జరుగుతాయి. ఆదాయ వృద్ధికి పాటుపడతారు కుటుంబంలో ఆనందంగా గడిపిపోతుంది కొంటాకు పనులకు అధికారుల సహాయ ముంటుంది. పింటింగు పనులకుఅనుకూలతలుంటాయి విద్యార్థులకు కృషి ఫలిస్తుందనే ధైర్యం కలుగుతుంది వ్యాపారాలలో పెట్టుబడులు పెంచే ప్రయత్నాలకు భాగస్థుల ప్రోత్సాహముంటుంది ఉద్యోగంలో అనుకూలవాతావరణ ఉంటుంది. వారాంతమందు సంతోష వార్తలు వింటారు.

కుంభం

(ధనిష్ఠ 3, 4, శతభిషం, పూర్వాభాద్ర 1, 2, 3)

మీకు ఈవారంలో నూతన మార్పులు వచ్చును వాటివల్ల మీ పురోభివృద్ధికి అనుకూలంగా ఉంటుంది. డబ్బు లావాదేవీలు నర్దుబాటు చేసుకుంటారు. మీతో లోగడ వ్యతిరేకంగా ఉన్న వ్యక్తి కతలు మీతో చేతులు కలపడానికి ప్రయత్నాలు చేస్తారు పెద్దలను కలుసుకొని సలహాలు పొందుతారు. ఆదాయంపెరిగే అవకాశాలున్నవి. వ్యవసాయంలో వాతావరణఅనుకూలిస్తుంది. కోర్టు కచ్చేరీపనులు మీ అందరూప్రకారం పూర్తిఅవుతాయి, ఉత్సాహం, మనోధైర్యం పెరుగుతుంది. స్నేహితులతో వినోదకాలక్షేపంచేస్తారు. కాంట్రాక్టుపనులు, కమీషన్ బేరాలు తృప్తికల్గించును. ఆరోగ్యాలుబాగుంటాయి. నూతన వస్తువులు కొంటారు భార్యతో కొద్ది ఘర్షణలువచ్చును ఇతరులతో వ్యవహరించేటప్పుడు మాటవిదానం నేర్చుకోవాలి. మీరుఎదురుచూస్తున్నశుభవార్తలువచ్చును వృత్తివ్యాపారాలు అభివృద్ధిగా ఉండును. ఉద్యోగంలో మీ ప్రయత్నాలకు అధికారులు సహాయపడతారు.

మీనం

(పూర్వాభాద్ర 4 ఉత్తరాభాద్ర, రేవతి)

పెద్ద ఆశలుపెట్టుకొని పనులు ప్రారంభిస్తారు. వాటికి ఆటంకాలు రావడంలో నిస్పృహచెందుతారు. బంధువుల శుభకార్యాల భారం మీ నెత్తినిపడుతుంది. దానిని కృషి చేసి ఒక పద్ధతియానికి తెస్తారు. బంధువులకు మీపట్ల గౌరవం పెరుగుతుంది. డబ్బు రాబడి పెరగకపోయినా ఇబ్బందులుండవు. వంశాన ఆరోగ్యాలు వారిపర్యలు కొంత ఆశాంతి కలించును. అగ్రిమెంట్లు, వ్రాత పనులలో పొరపాటులు కలుగకుండా చూచుకోండి. అనవసరపు బాధ్యతలు పెంచుకోవద్దు. నౌకర్లవల్ల సక్రమంగా జాగ్రత్తపడండి చోరభీతిక్షణ అవకాశాలున్నవి. ఒక ముఖ్యమైన విషయాన్నిగురించి పెద్దలను సంప్రదిస్తారు. కాంట్రాక్టుపనులయందు ఉత్సాహంచూపకపోవడం. వ్యవసాయపు పనులను అనుకొని ఆటంకాలు వచ్చును. ఆరోగ్యాల విషయంలో జాగ్రత్తగుండాలి. స్పెక్యులేషన్‌లో సహాయం కలుగు సూచనలున్నవి. వృత్తివ్యాపారాలు క్రమక్రమంగా పురోగిస్తాయి. ఉద్యోగం. వినుగుదల పడతారు.

అంతర్జాతీయ చలన చిత్రోత్సవ సందర్భంలో బోలియట్ సినిమాతార జెనాబ్ బాట్స్ వచ్చేటితో ప్రధాని నెహ్రూ కరచాలనం చేస్తున్న దృశ్యం

భారత, బ్రిటన్ దేశాల మధ్య వాణిజ్యం

ప్రస్తుతస్థితి పరిశీలన

బ్రిటన్, భారతదేశాల మధ్య వాణిజ్యం గత పది సంవత్సరాలలో చాలా ఎక్కువైనది 1960 లో భారతదేశం చేసిన మొత్తం ఎగుమతులలో నూటికి 27.3 వంతులు బ్రిటన్‌కు-ఇంత ఎక్కువగా మరేదేశమూ భారతదేశం నుంచి ఎగుమతులను తీసుకొనలేదు అయితే 1960 లో బ్రిటన్ నుంచి భారతదేశం కొనే వస్తువులు తగ్గినవి - అటువంటి పరిణామాలనే వివరించే వ్యాసమిది.

భారతదేశం బ్రిటన్‌తో జరిపే వాణిజ్యంలో ఇటీవలి సంవత్సరాలలో గమనించతగిన మార్పులు కొన్ని వచ్చినయ్ ప్రజల నిత్యావసరాలకు కావలసివచ్చే వస్తువులలో చాలా భాగం ఇప్పుడు భారతదేశంలోనే తయారవుతున్నవి కనుక బ్రిటన్ నుంచి భారతదేశమునకు, వాటి దిగుమతులు తగ్గినవి అంతేకాదు బ్రిటన్ నుంచి యంత్రములు, రసాయనములు మోటారు వాహనములు, విమానములూ భారతదేశం దిగుమతి చేసుకొనడం ఎక్కువైనవి. భారతదేశంలో పరిశ్రమలు త్వరితగతిన పెంపొందడం ఈ మార్పులకు కారణము

వాణిజ్యంలో ఇటువంటి మార్పు కొత్త అనుభవంకాదు బ్రిటన్‌కు. భారత మార్కెట్ బ్రిటన్ పరిశ్రమలకు ముఖ్యమైంది చాలా అవసరం. కనుక ఇప్పుడున్న మార్పులు బ్రిటన్‌కు సంతోషంగా నే ఉన్నవి. పరిశ్రమలలో తయారయ్యే వస్తువుల ఎగుమతి వాణిజ్యం చాలా ముఖ్యము బ్రిటన్ కొత్తగా స్వాతంత్ర్యం పొందిన ఒక దేశంలో ఆర్థికంగా అభివృద్ధి చెందుతున్న ఒక దేశంలో పరిశ్రమలు పెంపొందితే బ్రిటన్ తయారుచేసే వస్తువులకు ఆ దేశం నుంచి గిరాకీ పెరుగుతుందే గాన తగ్గదని అనుభవంలో అనుగతమైనది బ్రిటన్‌కు ఇతరుల శ్రేయస్సును గమనించే స్వార్థమే కారణా, కామన్వెల్త్ సంబంధాల కారణా భారతదేశం అభివృద్ధికి ఇకముందు కూడా సహాయపడవలసిన విశ్వాసించుకున్నది. బ్రిటన్.

భారతదేశం నుంచి ఎగుమతులు

ఇటీవలి సంవత్సరాలలో భారతదేశం నుంచి బ్రిటన్‌కు ప్రధానంగా తేయాకు వస్త్రాలూ జనపనార, నూలు గోతాలూ, పొగాకు, ముడిఉన్ని, కాయనూనెలూ, మైకా, మాంగనీస్, ఎక్కు గ్రాసముల వంటివి ఎగుమతి అవుతున్నవి. పరిశ్రమలు పెంపొంది భారతదేశం నుంచి ఎగుమతులు జరుగుతున్న, బ్రిటన్‌కు కొంత ప్రయోజనం కూడా జరిగినది- కుట్టు యంత్రాలకూ, చిన్న చిన్న డీజిల్ ఇంజన్లకు బ్రిటన్‌లో గిరాకీ ఏర్పడుతున్నది

కొన్ని ముఖ్యాంశాలు

1960 లో వాణిజ్య వివరాలను చూడండి. భారతదేశం నుంచి బ్రిటన్ కు పౌ 14 6600,000 లు చేసే సరుకులు ఎగుమతి అయినవి.

1959 లో ఎగుమతులు పౌ. 14,09,00 000. అంటే నూటికి నాలుగు వంతులు ఎక్కువైనవన్న మాట

1960 లో బ్రిటన్ నుంచి పౌ. 14 89 00,000 లు చేసే సరుకులను భారతదేశం దిగుమతి చేసుకున్నది. 1954 లో దిగుమతులు పౌ 17,02,00 000లు-అంటే నూటికి 12-5 వంతులు తగ్గినవన్నమాట.

రెండు ఒప్పందాలు

విదేశీ ద్రవ్యం విషయంలో భారతదేశం ఎదుర్కొంటున్న కష్టాల పరిష్కారానికి వీలుగా బ్రిటిష్ ప్రభుత్వం నుంచి అప్పులు పౌ 4,00 00 000 లు భారత ప్రభుత్వానికి లభించే రెండు ఒప్పందాలపై ఢిల్లీలో మే మొదటి తేదీన సంతకాలు జరిగినది మొదటిఅప్పు మొత్తం పౌ. 3 00,00,000 విదేశాల అభివృద్ధి సహాయ పథకం ప్రకారం ఇతరదేశాలు బ్రిటన్ ఇచ్చిన అప్పులలో ఇదే ఎక్కువ మొత్తం, మూడవ పంచవర్ష ప్రణాళికకు బ్రిటన్ ఇచ్చే అప్పులకు ప్రారంభం యీ అప్పు బ్రిటన్ నుంచి యంత్రాలను కొనేందుకు ఉపయోగించుతారు. ఈ మొత్తము సుమారు రెండవ ఒప్పందం ప్రకారం లభించే పౌ. 1 00,00,000లలో రసాయనాలు సరుకులను బ్రిటన్ నుంచి కొనవచ్చు భారతదేశం 25 సంవత్సరాలలో తీర్చవచ్చు రెండు అప్పులనూ. 1966 లోగా చెల్లింపు అవసరం రేటు. ఈ మొత్తంలో భారతదేశ అభివృద్ధి ప్రణాళికలకు బ్రిటన్ అప్పుగా ఇచ్చిన మొత్తం పౌ. 12 00,00,00లు అయినది. ఇదికాక దుర్గాపూర్ ఉక్కు కర్మాగారం విస్తరణకు ఇంకో పౌ. 2,00 00 000 లు అప్పు విషయమై మంతనాలు జరుగుతున్నవి.

ఐరోపా విపణి

ఇక ఇప్పుడు ఐరోపా విపణిలో బ్రిటన్ చేరితే కామన్వెల్త్ దేశాల వాణిజ్యంలో రాగల మార్పుల సంగతి పరిశీలించడం అవసరము ఐరోపా విపణిలో అనేక బ్రిటన్ పోటీలో లేదో ఇప్పుడే కచ్చితంగా చెప్పడం సాధ్యం కానదనే దీని చేరికే ఆ విపణి నిబంధనలకనుగుణంగా ఆర్థిక విధానాలకు అనుగుణంగా వ్యవహరించవలసి వస్తుంది బ్రిటన్-తనను తాను స్వేచ్ఛ ప్రస్తుత సంబంధాలలో కొన్ని మార్పులు తప్పకతప్పదు. అయితే ఆగస్టు 2 వ తేదీన బ్రిటిష్ ప్రధాన మంత్రి చెప్పినట్టు కామన్వెల్త్ ప్రత్యేక ఆర్థిక ప్రయోజనాలకు చేటు జరుగకుండా సంతృప్తికరమైన ఏర్పాట్లు జరిగేటట్టు చూడడమే బ్రిటన్ ఆశయము 25 కోట్ల జనాభాను సంబంధించిన ఐరోపా విపణిలో తను చేరితే కామన్వెల్త్‌కు అర్థికంగా ప్రయోజనాలుంటవని గ్రేట్ సమ్మకం.

మీ ప్రశ్నకు జవాబు

సె. కె. (విజయవాడ) ఉద్యోగములో సానుభూతి, ప్రమోషన్ 1962 లో జరుగును. పై చదువు ఆశాంతంలో కనవడుకున్నది

వ. వా. రావు (నిర్మలపురం కాగజ్‌నగర్) పరీక్షలో జయము పొందుతారు. వైవిధ్య ఉన్నది.

జి. మ. రెడ్డి (అక్కినేనివల్లి) ఇప్పుడు వివాహ ప్రయత్నములు జరుగుచున్నవి. అదుమానములలో నవలం కావచ్చు.

ఈ కా రావు (నిజామాబాద్) చిత్రసీమలో మీ ఆశయం నెరవేరుతుంది.

దే. శ్రీ. రెడ్డి (కర్నూలు) హైవిద్యకు ఆటంకములు వచ్చును. పరీక్షలో ప్యాసగుతారు (శుభకర్తలను. ఇంజనీరింగు డిపార్టుమెంటులో ప్రయత్నించండి.

యం. వా. రెడ్డి (మిర్యాలగూడెం) పరీక్షలో జయం పొందుతారు ఆటంకాలు వచ్చును

లంకాగౌడ్ (నిజామాబాద్) ఆరోగ్యమునందు అశ్రద్ధనులాభం సూచించుచున్నది ప్రేమవరిసాటికి భార్య ఆరోగ్యం బాగుండును

ఆ. సం. రావు (విశాఖపట్నం) కుటుంబ విషయాలలో కొందరపడి చిరాకు తెచ్చి పెట్టుకుంటారు.

పి. రం. రావు (హైదరాబాద్) వ్యాపారం ఇంకా అనుకూలంగా మారుతుంది. తరువాత మీ ప్రయత్నాలు అనుకూలించును.

మీ ప్రశ్న

మీ జైపత్రాలను మీ భవిష్యత్తు గురించిన ఒక ప్రశ్నను జవాబు ఇచ్చుటకు వీలుగాను చేసినాము. ఈ క్రింది నిదర్శనములతో ఈ కూపను పంపినంతట జవాబును ఎదురు చూడవచ్చును.

పూర్తి పేరు ....
ప్రశ్న ....
పుట్టినస్థలము పేరు.... ....
సమయము ....
పుట్టిన తేది ....
విలాసము ....

గతజల సేతు బంధనం

రచన: దండమూడి మహీధర్

"వసుమతక్కాయ్!"

"ఏమిటి పాపకాయ్"

"ఇదిగో వారపత్రిక ... ఈ రోజునుంచి కొత్త సీరియల్ నవల వస్తుంది. నీవు తప్పక చదవాలి!"

"వాస్తున్నది అక్కాయ్! ఈ పత్రికలో ఈ రోజు కొత్త సీరియల్ ప్రారంభం కావటం మనపొదుగుకు కొత్తవాళ్ళు అదెక్కరావటం రెండూ ఒకేరోజున జరిగాయి. భాగున్నది కదూ!"

"ఎవరేమిటి అక్కా?"

"ఎవరో హనుమంతరావు!"

"హనుమంతరావా!..."

"లేకపోతే పేరూగీరూ ఎవరిదిగారు? అతగాడి మొహంచూస్తే అల్లావుంది. ఆ పెళ్ళాం ఎంత 'అనహంగా'వున్నదో చెప్పడానికి వీల్లేదు. వంటిమీద ఒక సిగా నట్రా లేదుగదా! ... ఆ కిట్టుకున్న చీరెకూడా ఆ తంతిమాత్రానే ఉంది. ఇక పిల్లలిద్దరున్నారు! అచ్చంగా బజారురకం. అందుకనే మావిల్లలిద్దరికి చెప్పేశాను— తలో మాట్లాడాలంటే కాళ్ళు పిగగొడతానని!...అక్కాయ్! నువ్వుపొరపాటుగా పెళ్ళి ఆ హనుమంతరావు పెళ్ళాంతో మాట్లాడేవుమూ? వచ్చి రావటంతోటే నన్నేదో అడిగింది నేను విన్పించుకోకుండా లోపలికెళ్ళి తలుపు మూసుకొన్నాను. నువ్వుకాస్త జాగ్రత్తగా ఉండు"

"ఆ విషయం నువ్వు నాకు చెప్పాలా? రెండు చేతులుకలిసినే చప్పుడవుతుంది. మనద్దరం ఒక మాటమీద నిలబడి ఈ ఇంట్లోకి అద్దెకువచ్చి వాళ్ళను ఎంత మందిని బయటికి పంపేందలేదు? ఏమిటో అక్కా! వాకుకూడా ఇరుగుపొరుగు చాలా మంచిది కావాలి! శుభ్రంగా ఇండాలి, మంచి నగలు బట్టలు వేసుకొనేవాళ్ళయితే అందం చందం. బజారురకం మనుషులంటే నాకూ వీమాటిరిగానే సుతరామూ గిట్టదు."

"మంచి మాటన్నావు అక్కా! సరే స్తా! ఆఁ ఆ సీరియల్ చదువుతావుగా? భలేగా వుందిలే".

"తప్పకుండా చదువుతాను".

* * *

"ఏమిటి పాపక్కాయ్ సంగతులు!"

"ఏమున్నాయ్ వసుమతక్కా! మన పక్క వాటా హనుమంతరావు పెళ్ళాం కుమిలికుమిలి ఏడ్చిపోతున్నదంటేనమ్ము!"

"అందంగా లేనివాళ్ళు మంచి, చీరెలు నగలు ధరించనవాళ్ళగతి అంతేకావాలి!"

"అసలు అతగాడికి వుద్యోగం ఏమీ వున్నట్టు కన్పించదు! అస్తమానం సిగరెట్లు మాత్రం త్రాగుతూ ఉంటాడు! పెళ్లాంతో పిల్లలతో పక్కవక్కలు నిలబడితే... సిగరెట్లుకూడా పెళ్ళాం తెచ్చి పెట్టాల్సిందే! అంత బద్ధకస్తుడు ... అట్టివిషయంలో మా ఆయనచేత యజమానికి చెప్పించాను— జాగ్రత్తగా ఉండవలసిందని!..."

"మంచిపని చేయించావక్కాయ్! ... అతగాడి పెళ్ళాం కుమిలిపోతున్నదన్నావే? ఎందుకు?"

"ఎందుకేమిటి అక్కాయ్! ఇరుగు పొరుగున వున్న మనద్దరం కలిసికట్టుగా ఆ విడతో మాట్లాడకుండా, నూటిపోటి మాటలంటూ వుంటే ... వినీ కుమిలిపోక ఏంచేస్తుంది! తిరిగి అంతే యాక్షి పిరిగి! నిజంగా ఈ ప్రపంచంలో మగవాళ్ళకు దయా, దాక్షిణ్యం, మానవత్వం నాసువాతి లాంటివేవీ ఉండవనుకుంటాను! లేకపోతే పార్వతిని అతగాడు అలా శంకించి అన్నిమాటలు అనటమా?"

"ఎమనుకోకు అక్కా! ఈ మధుగారు తరువాత అధ్యాయంలో ఎలా వ్రాసారో గాని కథ ఇంతవరకు చాలా బావున్నది! పార్వతి మధన పడటం అర్థం లేకపోలేదనుకో! రెండో భర్తదూడా తనపట్ల నిర్లక్ష్యభావం వహిస్తే బాధపడకపోవడం చేస్తుందా?... కాని అక్కా ఈ సంసారంలో స్త్రీలకు ఆవేశ రాకి ఇప్పుడు చదరపు అంగుళానికి 8,000 తప్పదు. ప్రతిదానికి స్త్రీ ఉద్రేకపడి లాభం లేదు. పురుషుడితో రాజీపడక తప్పదు బాధలను దిగమింగుకోవాలి. ఈ నవలలో పార్వతి ఇలాచేయక ఏ ఆత్మహత్య చేసుకు చేమటుకు ఈ సమస్యకు పరిష్కారమంటూ ఉండిది!"

"అదేమిటక్కా అలా అంటావు? రాజీపడమంటావా? అన్యాయాన్నీ, అధర్మాన్నీ సహిస్తూకూడా? నువ్వు అన్నటు పార్వతి ఆత్మహత్యనుకోవడం నాకూ ఇష్టంలేదు కాని ఆవిడ రాచిలుంచాన పెడుతున్న భర్తతో రాజీపడట మాత్రం నాకిష్టం లేదు"

"అయితే అక్కా! తొందరెందుకు? వచ్చేవారంలో నవల పూర్తవుతుందిగా? ఏమిషతుందో చూద్దాం!?

"అలాగే అక్కా! ... నిన్న పతిరిక వాళ్లకు ఒక పుస్తకం వ్రాశాను- 'పార్వతి' నవలా రచయిత మధుగారి చిరునామా పంపమని!"

"అలాగా అక్కా! పార్వతిని గనక భర్తతో ఉంచకపోతేనటుకు వేసుకూడా ఆయనకు ఉత్తరం వ్రాస్తాను - పార్వతిని మీరు అన్యాయం చేశారని!"